











# సినీమూలం





## ఎమ్బీయస్ ప్రసాద్










< $1 Series
Rent / Print

# సినీమూలం

**1**

## ఎమ్బీయస్ ప్రసాద్

ఎమ్బీయస్ ప్రచురణలు
హైదరాబాద్

నెల అద్దెకు - రూ॥ 15 లు॥
ప్రింట్‌ఔట్ తీసుకోవడానికి రూ॥ 40 లు॥

# మనవి

గ్రేట్ ఆంధ్రా డాట్‌కామ్‌లో నేను "ఎమ్బీయస్ కబుర్లు" అనే శీర్షిక నిర్వహిస్తూ వుంటాను. నా ఆర్టికల్స్ తాలూకు ఆర్కయివ్స్ వెతుక్కోవడం కాస్త కష్టమైన పనే !

అందువలన నేను వాటిని గ్రేట్ ఆంధ్రా డాట్‌కామ్ సౌజన్యంతో ఈ-బుక్స్‌గా అందించబోతున్నాను. ఇవి పిడియఫ్ ఫార్మాట్‌లో ఈ బుక్స్‌లో లభిస్తాయి. పిడిఎఫ్ కాబట్టి ప్రింటవుట్ తీసుకోవడం కూడా సులభం.

ఈ పుస్తకంలో నేను నిర్వహించిన "సినీమూలం" శీర్షికలోని 7 సినిమాల గురించిన వ్యాసాలివి. ఇది మొదటి భాగం. ఎంతవరకు మీకు నచ్చిందో తెలియబరచండి. తక్కినవి కూడా అందుబాటులోకి తెస్తాను.

భవదీయుడు

**ఎమ్బీయస్ ప్రసాద్**
mbsprasad@gmail.com

*జనవరి 01, 2012*

# సినీమూలానికి మూలం

ప్రముఖ రచయిత్రి ఓల్గాగారు "వనితా టీవీ"కి రూపకల్పన చేస్తూ నన్ను సినిమా కార్యక్రమం ఏదైనా నిర్వహించమన్నారు. రచన, వాయిస్‌ఓవర్, యాంకరింగ్ నాదే నన్నారు. నేను మాత్రమే చేయగల కార్యక్రమం గురించి ఆలోచించమన్నారు.

మన సినిమారంగంలో అన్నీ వున్నాయి, అందరూ వున్నారు. స్టూడియోలు, సెట్టింగులు, కెమెరాలు, కాస్ట్యూములు, రికార్డింగ్ థియేటర్లు, ఆర్కెస్ట్రాలు, మైకులు, సింథసైజర్లు – యిలా అన్నీ వున్నాయి. అలాగే – తారలు, కొసరు తారలు, పాత్రధారులు, గాత్రధారులు, డైరక్టర్లు, డాన్సు డైరక్టర్లు, స్టంటు డైరక్టర్లు – యిలా అందరూ వున్నారు. వీళ్లందరినీ అమర్చడానికి బస్తాల కొద్దీ డబ్బుంది. డబ్బుంటే ఏది కావాలంటే అది వుంది వున్నట్టే. దేని గురించి వెతుక్కోనక్కరలేదు. అయితే అంధరూ నిరంతరం వెతికేది ఒక్కటే – **కథ!**

హీరో కానీయండి, హీరోయిన్ కానీయండి, డైరక్టర్ కానీయండి, ప్రొడ్యూసర్ కానీయండి – ఇంటర్వ్యూలో అందరూ చెప్పేది ఒకటే! 'మంచి కథ గురించి చూస్తున్నామండి. దొరకగానే మా తరువాతి సినిమా మొదలెట్టేస్తాం.'

కథల గురించి అన్వేషణ యీనాటిది కాదు, సినిమా పుట్టినప్పటినుండీ వుంది. మరి పాతతరం వాళ్లు యీ సమస్యను ఎలా ఎదుర్కొన్నారు? ఎలా అంటే కాస్త అటూ, యిటూ చూడడం ద్వారా! అంటే మన తెలుగు సంస్కృతికి నప్పే హిందీ, ఇంగ్లీషు, బెంగాలీ, తమిళం, మరాఠీ సినిమాలను, నవలలను వాళ్లు నిరంతరం పరిశీలించేవారు. ఇక్కడ 'నప్పే' అనేది కీ వర్డ్. అండర్ లైన్ చేయవలసిన ముఖ్యమైన మాట. అన్నీ మనకు నప్పవ్. నప్పించడంలోనే వుంది వారి గొప్ప! అనగా – మూలకథను తీసుకుని దానికి మనకు కావలసిన రంగులద్ది, ఇది మన వాకిట్లోనే, మన పక్కింట్లోనే జరిగిన కథేమో అనిపించేలా తీయగలగాలి.

'అ విధంగా తీసిన మహానుభావులను స్మరిస్తూ, వారికి అంజలి ఘటిస్తూ, కొన్ని తెలుగు సినిమాల మూలాలు వెతుకుదాం. డైరక్టుగా కాపీ కొట్టేసిన సందర్భాలను

వదిలేసి వేరే చోట నుండి తీసుకుని దాన్ని యింప్రొవైజ్ చేసిన కేసులనే పరామర్శిద్దాం. అప్పుడే మనవాళ్ల ఘనత ప్రస్తావనకు వస్తుంది.' అని కాన్సెప్ట్ చెప్పాను. ఆవిడకు నచ్చింది.

ఇతర భాషలతో నాకున్న పరిచయం, ఇతర భాషాచిత్రాలపై నాకున్న ఆసక్తి కారణంగా "ఇదీ అసలు కథ" అనే కార్యక్రమాన్ని తలపెట్టాను. ఆవిడ ప్రోత్సహించారు. కార్యక్రమానికి కొంతకాలం నిర్మాతగా వ్యవహరించిన శ్రీ మూర్తిగారు, ఎక్కువకాలం నిర్మాతగా వున్న శ్రీ నందగిరి కృష్ణగారు చాలా మంచి సహకారం అందించారు. వారందరికీ నా కృతజ్ఞతలు. దాదాపు 60 కార్యక్రమాలు ఏడాదిన్నర పాటు నడిచాయి.

కార్యక్రమం ప్రేక్షకులకు నచ్చింది. అంతేకాదు, 2009 టీవీ నంది ఎవార్డులలో రజిత నంది గెలుచుకుంది. ఇటువంటి కార్యక్రమం భారతదేశంలో మరే టీవీలోనూ చేయటం లేదని తెలిసింది.

"వనితా టీవీ" ప్రాచుర్యం తక్కువ కాబట్టి, అన్ని చోట్లా రాదు కాబట్టి యూట్యూబ్‌లో పెట్టమని కొందరు కోరారు. "ఇదీ అసలు కథ" పేరుతో కొన్ని పెట్టడం జరిగింది. దాన్ని వచనరూపంలో అందించమని మరి కొందరు కోరడంతో గ్రేట్ ఆంధ్రాలో "సినీమూలం" పేరుతో శీర్షికగా నడుపుతున్నాను. దానిలో 7 సినిమాల పరిచయం యీ పుస్తకం ద్వారా అందిస్తున్నాను. తక్కిన సినిమాల పరిచయం తక్కిన భాగాలలో వస్తుంది.

**ఎమ్బీయస్ ప్రసాద్**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=566**